ప్రజాశక్తి
శుక్రవారం 4 జులై 2025 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

పేదల భూములు..పెద్దలకు ధారాదత్తం చేస్తారా..?

ప్రభుత్వ విధానాలతో పేద ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోతూనే ఉన్నారు... పారిశ్రామికాభివృద్ధి పేరుతో పేదల భూములను కార్పొరేట్ శక్తులు, బడా వ్యాపారులకు ధారదత్తం చేస్తున్నారు... పరిశ్రమలొస్తే ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందనే చిన్న ఆశతో ఎందరో సన్న,చిన్నకారు రైతులు తమ భూములను ఇస్తున్నారు... తీరా చూస్తే పరిశ్రమలు లేవు..ఉద్యోగం, ఉపాధి లేదు... ఇప్పటి వరకు నెల్లూరు జిల్లాలో జరిగింది ఇదే. 2004 వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రత్యేక ఆర్థిక మండళ్ల పేరుతో పెద్ద ఎత్తున భూములు తీసుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఐదు సెజ్‌ల్లో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. 21 సంవత్సరాల కాలంలో కేవలం 10 వేల ఎకరాలు మాత్రమే ఉపయోగించారు. సుమారు 40 వేల ఎకరాలు కార్పొరేట్ శక్తులు, బడా వ్యా పారు లకు అప్పగించారు. పచ్చని పొలాల్లో పంటలు పండించిన రైతులు భూమిలేని కూలీలుగా మిగిలి పోతున్నారు. నిన్నటి వరకు కృష్ణపట్నం పోర్టు పేరు చెప్పి ఇలా చేశారు. ఇప్పుడు రామాయపట్నం పోర్టు పేరుతో భూసేకరణకు సిద్ధమవుతున్నారు. నేడు కరేడులో ప్రజాభిప్రాయసేకరణ చేయ నున్నారు..

- పరిశ్రమల పేరుతో 50 వేల ఎకరాలు సేకరణ
- ఉపయోగించింది 10 వేల ఎకరాలే
- అప్పుడు కృష్ణపట్నం...ఇప్పుడు రామాయపట్నం
- నేడు కరేడులో ప్రజాభిప్రాయ సేకరణ

కడేరులోని పచ్చని పొలాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వ విధానాలు సామాన్య, మధ్య తరగతి ప్రజలు నడ్డివిరుస్తున్నాయి. పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి పేరు చెప్పి పచ్చని పొలాలను కార్పొరేట్, వ్యాపారులకు అప్పగిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2004 తరువాత ఈ వ్యాపారం ఊపందుకుంది. ఆనియాలోనే పెద్ద పోర్టుగా కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ వందలాది పరిశ్రమలు వస్తాయని, లక్షల్లో ఉద్యోగాలు వస్తాయని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గొప్పగా ప్రకటించారు. పోర్టులో కొంత అభివృద్ధి చేశారు. ఇక్కడ పోర్టు వస్తే విదేశీ కంపెనీలు, ఎగుమతులు పెరుగుతాయని ఆశపడ్డారు. ధర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం 33 వేల ఎకరాలు తీసుకున్నారు. నాయుడుపేట మండలం, మేనకూరు సెజ్‌కు 5600 ఎకరాలు, తడ మండలం, వరదాయపాళెం శ్రీసిటి కోసం 5500 ఎకరాలు, చిల్లకూరు మండలం, చింతవరం సెజ్ కోసం 2500 ఎకరాలు, కృష్ణపట్నం పోర్టు అభివృద్ధికి 6వేల ఎకరాలు, కొడవలూరు మండలం, ఇఫ్కో కిసాన్ సెజ్ కోసం 2700 ఎకరాలు, మాంబట్టు, తడ, ఇలా అనేక ప్రాంతాల్లో రైతుల నుంచి నయానో, భయానో భూములు తీసుకున్నారు. కృష్ణపట్నం గ్రామంలో రైతుల నుంచి రిలయన్స్ ధర్మల్ కోసం 2550 ఎకరాలు తీసుకున్నారు. వేలాది ఎకరాలు తీసుకొని పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయని ఆశపడ్డారు. అడపా దడపా పరిశ్రమలు వచ్చినా మళ్లీ మూసేశారు. లక్షల్లో ఉద్యోగాలు ఎక్కడా కనిపించడం లేదు. సుమారు 35 వేల ఎకరాలు బీడుగా మిగిలిపోయాయి. మూడు కార్లు పంట పండిన భూములు నేడు 16 సంవత్సరాల నుంచి నిరుపయోగం పడిపోయాయి. రిలయన్స్‌తోపాటు పెద్ద పెద్ద వ్యాపారుల చేతుల్లో పేదల భూములు చేరాయి. అప్పుడు 2 నుంచి 6 లక్షలు ఎకరా ఇచ్చి ఇప్పుడు

2లో

ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటు

ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

వామపక్ష పార్టీలు డిమాండ్

మీడియాతో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కందుకూరు నియోజకవర్గం, ఉలవపాడు మండలం, కరేడు ప్రాంతంలో ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. గురువారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో వామపక్షపార్టీలు విలేకర్ల సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రాంబాబు, షాన్‌వాజ్‌లు పాల్గొని ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ కరేడు ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. గత నెల 29న కరేడు ప్రాంతంలో ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు జాతీయ రహదారిని దిగ్బంధం చేశారన్నారు. ఈ నేపథ్యంలో 39 మంది రైతులపై ప్రభుత్వం పోలీసు కేసు నమోదు చేయడం, ఆ కేసులు నాన్ బేయిలబుల్ సెక్షన్లలో నమోదు చేయడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆ ప్రాంతంలో ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచన విరమించు కోవడంతోపాటు, రైతులపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో వామపక్షపార్టీలు రైతుల పక్షాన నిలిచి ఉద్యమాన్ని చేపడతామన్నారు.ఈ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు 8464 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరణ చేస్తూ ప్రకటన చేసిందన్నారు. ఈ ప్రకటన వచ్చిన వెంటనే రైతాంగం జాతీయ రహదారిని దిగ్బంధం చేసి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఈ నేపథ్యంలో

2లో

జాతీయ సదస్సుకు హాజరైన డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్

జాతీయ సదస్సులో డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్

హర్యానా రాష్ట్రం మానసర్‌లోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ, గురుగ్రామ్ లో జూలై 3నుంచి జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధుల జాతీయ స్థాయి సమా వేశానికి నెల్లూరు నగరపాలక సంస్థ నుంచి డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్ ఇంతియాజ్ పాల్గొన్నారు .రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సు హర్యానా శాసనసభ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ ఆహ్వానంతో ప్రారంభమైంది. కార్యక్రమాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించారు. కార్యక్రమానికి హర్యానా ముఖ్యమంత్రి నాయాబ్ సింగ్, భారత గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలు మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి మనోహర్ లాల్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.

చదువు కోవాలని ఉంది సార్..

నెల్లూరు కార్పొరేషన్ : చదువుకోవాలని ఉందని వి.ఆర్ పాఠశాలలో అవకాశం కల్పించమంటూ బిక్షాటన చేసుకునే ఇద్దరు బాలురు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ను అభ్యర్థించారు. వి.ఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఇటీవల ప్రారంభమైన తరగతుల నిర్వహణను పర్యవేక్షించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ గురువారం ప్రత్యేకంగా సందర్శించారు. ప్రిన్సిపల్, ఇతర ఉపాధ్యాయులతో కమిషనర్ మాట్లాడుతూ ఉండగా బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇద్దరు బాలురు నేరుగా కమిషనర్ వద్దకు వెళ్లి చేతులు కట్టుకొని దీనంగా నిల బడ్డారు. మాలాంటి వాళ్లకు కూడా చదువు చెప్పారని విని ఇక్కడికి వచ్చాము సారూ... మమ్మల్ని కూడా చేర్చుకోండి సారూ..." అంటూ కమిషనర్‌ని ప్రాధేయపడ్డారు. వారి మాటలకు చలించిన కమిషనర్ మీకు తెలిసిన పెద్దవారిని తీసుకొచ్చి పాఠశాలలో చేరండి..." అంటూ తన ఫోన్ నెంబర్ రాసి ఇచ్చారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మెకానిక్‌లు

కమ్యూనిటీ హాలు నిర్మించాలి

ప్రజాశక్తి-కందుకూరు : మెకానికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కందుకూరు పట్టణంలో బైక్ మెకానికులు గురువారం కందుకూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. మెకానికులకు కందుకూరు పట్టణంలో కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. మెకానికులకు పనిముట్లు కోసం బ్యాంకులు లోన్లు మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ మెకానికుల డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ ప్రెసిడెంట్ జిలాని, నాయకులు నజీర్ ,కోటి ,సునీలు, షేక్ ఖుద్దూస్, సలాం, బికారి, అన్వర్ భాష, కలీం, జిమ్ ఖాదర్ ,కరిముల్లా ,షఫీ ఉన్నారు.

రొట్టెల పండుగ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగలో పారిశు ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పార్కింగ్ స్థలాలలో ఏర్పాటుచేసిన మరుగు దొడ్ల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. రొట్టెల పండుగ సందర్భంగా వాహనాల పార్కింగ్ స్థలాలను, బయో టాయిలెట్లను కమిషనర్ గురువారం పరిశీలించారు.

కొనసాగుతున్న ఇంటింటికి టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ నాయకులు వివరిస్తూ కందుకూరు నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం రెండో రోజు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుపార్టీ నాయకులు గ్రామము, పట్టణంలో ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు కందుకూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ ఇన్‌ఛార్జులు ఉన్నారు.

పందలపాడులో..

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా "సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం" కందుకూరు మండలం పందలపాడు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. మోషే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలో చేసిన సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. నాయకులు కంజుల రామచంద్రారెడ్డి , గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వర్ల నరేష్ , కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు వర్ల జోసఫ్ కిషోర్ , గోచిపాతల బద్రి , వర్ల యాకోబు , గోచిపాతల అహరోను , వర్ల ఇస్సాకు ఉన్నారు.

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ :సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గుడ్లూరు మండలంలోని చినలాటరపి గ్రామపంచాయతీ పరిధిలో జానకంపేట గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఆ పార్టీ నేతలు నిర్వహించారు. గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, క్లస్టర్ ఇన్చార్జులు ఉమ్మినేని సుబ్బారావు, చిత్తూరి మల్లికార్జున, యూనిట్ ఇన్చార్జ్ బుల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కాపులూరి ప్రసాదు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పేదల భూములు..పెద్దలకు ధారాదత్తం చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఎకరా రూ.70 లక్షల నుంచి కోటి రూపాయాల వరకు అమ్ముకోడానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ విధానం కారణంగా పేదల భూముల పెద్దలకు పలహారంగా మారుతున్నాయని చెప్పనవసరం లేదు...

నాడు కృష్ణపట్నం...నేడు రామాయపట్నం..!

2004 తరువాత కృష్ణపట్నం పోర్టును చూపించి కోట్ల రూపాయలు వ్యాపార లావాదేవీలు చేశారు. అందరూ బాగున్నా తీవ్రంగా నష్టపోయింది సన్న,చిన్నకారు రైతులు మాత్రమే. తమ భూములు పోగొట్టుకున్నారు. మా భూములు ఇవ్వమని ఆందోళనలు చేసినా ప్రభుత్వం బలవంతంగా తీసుకుంది.అప్పుడు కొన్ని రాజకీయపార్టీలు రైతులు మద్దతుగా నిలచారు. తమ బిడ్డలకు ఉద్యోగం, ఉపాధి దొరుకుందని భావించారు అది జరగలేదు. ఇప్పుడు రామాయాపట్నం పోర్టును చూపించి మళ్లీ భూములు కాజేసే పనిలో పడ్డారు.

ఇండో సోల్ పరిశ్రమ కోసం 8639 ఎకరాలు సేకరించనున్నారు. తాజాగా కరేడులో 4300 ఎకరాలు నోటిఫికేషన్ ఇచ్చారు. ఇవి కాకుండా బిపిసిఎల్‌తోపాటు అనేక పరిశ్రమల కోసం పెద్ద ఎత్తున భూసేకరణ చేయనున్నారు. రైతుల పొలాలు, పేద ప్రజల ఇళ్ల కనుమరుగు కానున్నాయి. నెల్లూరు జిల్లాలో గతంలో జరిగిన పరిస్థితులు చూసిన జనం భయాందోళనకు గురవుతున్నారు. మా భూములు ఇవ్వమని రోడ్డెక్కారు. రోజు వైసిపి ఈ పరిశ్రమలకు బీజం వేస్తే, ఇప్పుడు టిడిపి ప్రభుత్వం కొనసాగిస్తుంది.

రైతులు, ప్రజల పక్షానా నాడు,నేడు మాట్లాడుతోంది వామపక్షాలు మాత్రమే. కృష్ణపట్నం పోర్టు అదానీకి అప్పగించారు. ఇండోసోల్ పరిశ్రమ ఆదానీదే. రేపు రామాయపట్నం పోర్టు అదానికి అప్పగించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. పేదల ఆస్తులకు పెద్దలకు అప్పనంగా ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నేడు కరేడులో ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ప్రజల తమ నిరసన తెలపడానికి సిద్ధమయ్యారు. ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.....

ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటు

ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వామపక్షపార్టీల నాయకులు ఆ ప్రాంతాన్ని సందర్శించి వాస్తవాలు తెలుసుకున్నారన్నారు. రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించి ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు.వాస్తవానికి రైతుల నుంచి భూములు తీసుకొనే సమయంలో వారి అభిప్రాయాన్ని తెలుసుకోవాలని రాజ్యాంగం చెబుతుందని గుర్తు చేశారు. రైతులు జాతీయ రహదారి దిగ్బంధనం చేసిన సమయంలో 26 మందిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో పెట్టారన్నారు. రైతుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో జిల్లా అధికార యంత్రాంగం దిగివచ్చి నేడు రైతుల అభిప్రాయ సేకరణకు ముందుకు వచ్చిందన్నారు. వాస్తవానికి ఆ ప్రాంత రైతాంగం 'మా భూములు మాకు కావాలి.. మా ఊరు మాకు ఉండాలి' అన్న నినాదంతో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు.సోలార్ పరిశ్రమ స్థాపనకు వేరే ప్రాంతాల్లో భూములు అనేకం ఉన్నాయని, పచ్చని పొలాలను మూడు పంటలు పండే భూములు, మామిడి, సపోట వాణిజ్య పంటల సాగుకు అనుకూలంగా ఉన్న భూములు స్వాధీనం చేసుకోవడం సరికాదన్నారు. ఈ ప్రాంతంలో మత్స్యకారులు సైతం ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నారన్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాలైన చేవూరు ప్రాంతంలో ప్రభుత్వం తీసుకున్న భూములకు రైతులకు నష్టపరిహారం అందజేయలేదన్నారు. రాచర్లపాడు ప్రాంతంలో కిసాన్ సెజ్ ఏర్పాటు చేసేందుకు 2 వేల 500 ఎకరాలు, ముత్తుకూరులో రిలయన్స్ వారికి 2 వేల 500 ఎకరాల పంట భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటికీ నేటికి పరిశ్రమలు స్థాపించిన దాఖలాలు లేవన్నారు.

వైసిపి ప్రభుత్వం రైతుల నుంచి భూములు సేకరించి కార్పొరేట్ సంస్థలకు కేటాయించిందని, ఇది దుర్మార్గమని నాడు చెప్పిన టిడిపి ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చిన తరువాత అదే మార్గంలో పయనిస్తుందన్నారు. భూ కబ్జాదారులకు ఈ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రైతుల నుంచి భూములు తీసుకొని బ్యాంకులల్లో తాకట్టు పెట్టి తమ జేబులు నింపుకుంటున్నారన్నారు .రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకొనేందుకు ప్రభుత్వం సహకరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 12 గ్రామాలల్లో ఇండో సోలార్ పరిశ్రమ స్థాపన ఆలోచన విరమించుకోవాలన్నారు.

మల్లికార్జున్‌రావుకు ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు :టిడిపి నిర్వహించిన రాష్ట్ర స్థాయి నాయకత్వ శిక్షణ శిబిరం కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ శిక్షణకు గ్రామ, వార్డు మండల స్థాయి నాయకులు సుమారు 30,000 వేల మంది అత్యున్నతమైన శిక్షణలు నిర్వహించి రాష్ట్ర స్థాయి నాయకుల చే మన్ననలు పొందిన కాకర్ల మల్లికార్జు నరావు పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో అత్యున్నత పనితీరు కనపరి చినందుకు గానూ నార్త్ అమెరికా తెలుగు సొసైటీ ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఈనెల 4 నుండి 6 వరకు అమెరికా లోని ఫ్లోరిడాలో నిర్వ హించే 8వ తెలు గు మహా సంబరాలకు ఆహ్వానం అందజేశారు. మల్లి కార్జునరావుకు పలువురు అభినందనలు తెలిపారు. మల్లికార్జు నరావు సిఎం చంద్రబాబు నాయుడుకి ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్‌కి ఆనాటి శిక్షణ శిబిరాల రూపకర్త ముఖ్యమంత్రి మాజీ సలహాదారు డాక్టర్ పెద్ది రామారావుకి,ఎంఎల్ఎ ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్‌కి ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి దాసరి రాజామాస్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

మల్లికార్జున్‌రావు

మూడు మండలాలను

కందుకూరు కోర్టు పరిధిలోకి తేవాలి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం బార్ ప్రెసిడెంట్ వలేటి. శ్రీధర్ నాయుడు అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. సత్వర కేసుల పరిష్కారం కోసం శింగ రాయకొండ కోర్టు ఏర్పాటు చేసి కొండపి, పొన్నవారు, జరుగుమల్లి మండలాలను కందు కూరు కోర్టు నుంచి శింగరాయకొండ కోర్టులో కలిపారన్నారు. దీనివల్ల శింగరాయ కొండ కోర్టు పై పనిభారం పెరిగి కక్షిదారులకు సత్వర న్యాయం జరిగే పరిస్థితి లేనందున, కందుకూరులో వున్న 2 కోర్టుల పరిధి లో కేసుల సంఖ్య తగ్గి పని భారం తగ్గినందున తిరిగి కొండపి, పొన్నలూరు, జరుగుమల్లి మండలాలను కందు కూరులో ఉన్న 2 కోర్టులలో కలపటం వల్ల కక్షి దారులకు సత్వర న్యాయం జరుగుతుందని సమావేశం అభిప్రా య పడింది. కావున కొండపి, పొన్నలూరు, జరుగుమల్లి మండలాలను తిరిగి కందుకూరు 2కోర్టులలో కలపాలని బార్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ సభ్యులు

సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ

సర్వేపల్లి సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్వర్ణాంధ్ర -2047 కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. నెల్లూరు ఆర్ అండ్‌బి అతిథి గృహంలో సర్వేపల్లి నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, డ్వామా పీడీ గంగా భవాని ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా రంగాల్లో వృద్ధిరేటు సాధించేందుకు రైతులకు వేర్వేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడంపై చర్చించారు. ఐదు మండలాల పరిధిలో 1.50 లక్షల మొక్కలను నాటాలని, వాటి పరిరక్షణ బాధ్యతను ప్రజలతో పాటు అధికారులు, సచివాలయ ఉద్యోగులు తీసుకోవాలని సూచించిన ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో కొందరు రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పొందేలా అవగాహన కల్పించి తద్వారా గ్రామప్తులందరినీ చైతన్యపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

పేదరికంలేని సమాజం కోసం కృషి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

సంపదను సృష్టించి తద్వారా పేదలకు సంపద ఫలాలు పంచడమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. . కనుపర్తి పాడులోని విపిఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన కోవూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పేదరికం లేని సమాజ స్థాపన కోసం పి4 అనే వినూత్న కార్యక్రమం రూపొందించారన్నారు. తేజా డెవలపర్స్ అండ్ ఫండ్స్ తో పబ్లిక్, ప్రయివేట్, పీపుల్, పార్ట్నర్ షిప్ తో బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిమిస్తున్న మార్కెట్ కాంప్లెక్స్ గురించి ప్రస్తావించారు. సంపన్నులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి జనావాసాలు ఎక్కువగా ఉన్న కోవూరు నియోజకవర్గంలో సచివాలయ సిబ్బంది చొరవ తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అర్హులను ప్రభుత్వ పథకాలు చేర్చడంలో అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కోవూరు నియోజకవర్గం ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇన్‌ఛార్జి ఇసిఒ మోహన్ రావు, జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కోవూరు నియోజకవర్గ తహశీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

డ్రెయిన్, కాజ్‌వే పనులు పూర్తి చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోవూరు నియోజకవర్గంలోని మేజర్ ఇరిగేషన్ పనుల పురోగతిపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఆమె నివాసంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మలిదేవి డ్రెయిన్, ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణాల ప్రాధాన్యతలను ఆమె వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏళ్ల తరబడి నిర్మాణంలోని మలిదేవి డ్రెయిన్ ఆధునికీకరణ, ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మలిదేవి ఆధునికీకరణ పనులలో జాప్యం కారణంగా కోవూరు నియోజక వర్గ రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కాలపరిమితి లోపు మలిదేవి డ్రెయిన్ ఆధునికీకరణ, ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణాలను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ దేశ నాయక్, డ్రెయినేజీ ఇ ఇ శ్రీనివాసులు, డి ఇలు విజయభాస్కర్ రెడ్డి, పెంచలయ్య, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 65 ఏళ్ళు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటికే రేషన్ సరఫరా చేయాలని నిర్ణయిం చింది. ఈ మేరకు వృద్ధులు, వికలాంగులు రేషన్ షాపు లకు వచ్చేందుకు ఇబ్బందిగా మారుతుంది. ఈ నేపథ్యంలో, డోర్ డెలివరీ విధానాన్ని అమలు చేయాలని కూటమి (టీడీపీ) ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ నిర్ణయం వృద్ధులు, వికలాంగులు సం బరప డ్డారు. ఈ నూతన విధానం అమలు "ఆదిలోనే హంసపాదు" అన్న చందంగా మారింది. గత నెల 26 నుంచి 30వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన వ ద్ధులు, వి కలాంగులు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను చేపట్టా లని, ఈ మేరకు బియ్యం, చక్కెర లాంటి రేషన్ సరుకు లు వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేయాలని ప్రభుత్వం డీ లర్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నూతన విధానం ఎలా అమలౌవుతుందో తెలియదు గానీ, ప్రత్యేకించి తోటపల్లిగూడూరు మండలంలో అమ లుకు నోచుకోక పోవడం విచారకరం. కేవలం అధికారు ల నిర్లక్ష్యం వల్లనే ఈ పథకం అమలుకు నోచుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 41 రేషన్ షాపులు వు న్నాయి. వృద్ధులు, వికలాంగులు రేషన్ షాపులకు వెళ్లి తెచ్చుకోవాల్సి వ చ్చింది.

In The Court of The Principal District Judge : Nellore

I.A.No. 354 / 2025

A.S.No. /2025

1. పొన్నగంటి పెద్ద నరసయ్య
2. పొన్నగంటి చిన్న నరసయ్య

– పిటిషనర్స్ / అప్పీలెంట్స్

మరియు

1. పెండ్యాల మల్లిఖార్జున
2. పెండ్యాల మర్రికేసు – ప్రతివాదులు

నోటీసు ప్రతివాదులకు

1. పెండ్యాల మల్లిఖార్జున, తండ్రి మాల కొండయ్య, R/o కుర్రపల్లి గ్రామం & పోస్ట్, ఉదయగిరి మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
2. పెండ్యాల మర్రికేసు, తండ్రి మాల కొండయ్య, R/o కుర్రపల్లి గ్రామం & పోస్ట్, ఉదయగిరి మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మీ మీద పై వారి కోర్టులో అప్పీల్ దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినది. ఆలస్యమును మన్నించమని ఐ.ఎ.నెం.354/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే14-7-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు / లాయర్ ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఓ.వెంకటరాజు
పిటిషనర్స్ / అప్పీలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The 1 Addl. Senior Civil Judge : Nellore

I.P.No. 38 / 2025

Mohammed Shanwaz - Petitoner

Vs

1. Syed Soheb
2. Shaik Shabeer
3. Shaik Sartaz
4. Shaik Rafi
5. Syed Mansooor
6. Syed Samdani
7. Sayed Shameer
8. Shaik Abu Mohammed
9. Shaik Fayaz
10. Shaik Shakir
11. Shaik Rasheed - Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Mohammed Shanwaz** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 38/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్ లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 25-8-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

చుక్కా రమేష్, B.Com., B.L.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

దోమలతో అవస్థలు

కోవూరు: పట్టణంలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటి బారి నుంచి రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

డాక్యుమెంట్‌లు పోయినవి

కె.రవీంద్రరెడ్డి, తండ్రి **రమణా రెడ్డి** కి చెందిన శేరిలింగంపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంఫరిదిలో రిజిస్టర్ అయిన **డాక్యుమెంట్ నెం.30/2009, 17/2009** లు, మరియు రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన **డాక్యుమెంట్ నెం. 7885/2008,** మరియు కె. **రమణారెడ్డి** పేరుతో రిజిస్టర్ అయిన **డాక్యుమెంట్ నెం. 7884/2008** లు **తే.21-06-2025**దిన కావలి ట్రంక్ రోడ్డు పక్కన గల జెరాక్స్ సెంటర్‌కి పోతుండగా జారి పోయినవి. దొరికిన వారు నాకు చేర్చగలరు.

జె.క్రిష్ణారెడ్డి
సెల్: **9902861177**

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీమతి **దాసరి స్వాతి,** తండ్రి **దాసరి శ్రీనివాసులు,** డోరు నెం.27-3-643, మాడరన్ హైస్కూల్ దగ్గర, సరస్వతి నగర్, ఎ.సి.నగర్‌కు తూర్పున, నెల్లూరు సిటీ అనువారు ఇచ్చిన వివరముల మేరకు యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా :- నా క్లయింట్‌కు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి 1. శ్రీ **దాసరి శ్రీనివాసులు,** 2. శ్రీ **దాసరి జయకృష్ణ** అను వారల వద్ద నుండి **రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రం తేది: 21-12-2023 డాక్యుమెంటు నెం.8696/2023** ద్వారా సంక్రమించినది. సదరు ఆస్థిలో 1వ వారైన **శ్రీనివాసులు** గారికి పూర్వీకుల ద్వారా సంక్రమించిన 11 అంకణములా 54 చదరపు అడుగులు లేక 94 చదరపు గజముల స్థలము మరియు 2వ వారైన జయకృష్ణ గారు రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: 28-02-2020 డాక్యుమెంటు నెం.1143/2020 ద్వారా 5 అంకణములా 36 చదరపు అడుగులు లేక 44 చదరపు గజముల స్థలమును కొనుగోలు చేసినారు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడల ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజుల లోపల నా క్లయింట్ అడ్రస్సుకు గానీ లేదా ఈ క్రింది అడ్రస్సుకు గానీ తెలియజేయ గలరు. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్థి షెడ్యూలు

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా స్టోన్‌హౌస్‌పేట సబ్- రిజిస్ట్రారులో చేరిన నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లోని నెల్లూరు బిట్-2 ఏరియా బాలాజీనగర్‌లోని లక్ష్మీనగర్ ఎక్స్‌టెన్షన్, డోరు నెం.27/1/1040 రుకు సమీపంలో జయకృష్ణ గారికి హక్కుగల సర్వే నెం.822 మరియు 823 ర్లు భూమికి సంబంధించిన లే అవుట్ అప్రూవ్డ్ ప్లాన్ దాఖలా ప్లాట్లులో నెం.49 రు ప్లాటులో దక్షిణ పార్శ్యం 5 అంకణములా 36 చదరపు అడుగులు లేక 44 చదరపు గజములు స్థలమున్నూ మరియు శ్రీనివాసులు గారికి పూర్వార్జితమైన సర్వే నెం.822 మరియు 823 ర్లులో 11 అంకణములా 54 చదరపు అడుగులు లేక 94 చదరపు గజములు స్థలమున్నూ వెరశి ఏక ప్రదేశముగా గల 17 అంకణములా 18 చదరపు అడుగులు లేక 138 చదరపు గజములు స్థలమున్నూ మరియు సదరు స్థలములో ఆర్.సి.సి. స్లాబ్‌తో పిల్లర్స్ అండ్ కాలమ్స్‌తో నిర్మించియున్న ఇంటి పన్ను రశీదు ప్రకారం బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్, డోరు నెం.27-4-1053-7 రు, అసెస్మెంట్ నెం.1031098243 రు గల మిద్దె ఇల్లు వగైరాలున్నూ, సదరు మొత్తం ఆస్తికి **హద్దులు : తూర్పు :** ఈ ఇంటి తాలూకూ సొంత ప్రహరీ గోడ వెంబడి రజనీ కాంత్ గారి నెం.64 రు ప్లాటు స్థలం, ఈ దిశకొలత 17'-03" లు. **దక్షిణము :** ఈ ఇంటి తాలూకూ సొంత గోడ వెంబడి కాలువ. ఈ దిశకొలత 72'-00" లు. **పడమర :** 30'-00" వెడల్పుగల లే అవుట్ రోడ్డు. ఈ దిశకొలత 17'-03" లు. **ఉత్తరం :** ఈ ఇంటి తాలూకూ సొంత ప్రహరి గోడ వెంబడి కొండ్రెడ్డి శిరీష గారి నెం.49 రు ప్లాటులోని మిగతా స్థలం. ఈ దిశకొలత 72'-00" లు.

యస్.వి.విజయలక్ష్మీ, ఎం.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, డోర్ నెం.20-1-189,మొదటి అంతస్తు,
సరస్వతి సమాజం ప్రక్కన, మూలాపేట,
నెల్లూరు-524003. సెల్: **98660 22728**

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No. 98/2023

సిహెచ్.సులోచనమ్మ – అప్పీలెంట్

మరియు

1. పొనకా వెంకటశేషారెడ్డి (Died)
2. పొనకా పుష్పవేణి
W/o లేట్ వెంకట శేషారెడ్డి
3. పొనకా త్రినాథ్ రెడ్డి
S/o లేట్ వెంకట శేషారెడ్డి
4. పొనకా సుషితారెడ్డి
D/o లేట్ వెంకట శేషారెడ్డి, 2 to 4 వారల నివాసం, H.No.26-16-328, ప్లాటినమ్ హైట్స్ అపార్ట్‌మెంట్, దంర్రో ఫర్నిచరుషాపు దగ్గర, గూడూరు భాస్కర రామిరెడ్డి లే-అవుట్, నెల్లూరు సిటీ. – రెస్పాండెంట్స్

అప్పీలెంట్ నోటీసు

పై నెంబరున అప్పీలెంట్ పై కోర్టులో మీపై 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి తాలుకూ జడ్జిమెంట్ O.S.No.248/2017 ను రద్దు చేయమని కోరుచూ పై అప్పీల్‌ను దాఖలు చేసివున్నందున పై కోర్టు వారు పై అప్పీల్ నందు మీకు నోటీసు నిమిత్తం **తే25-7-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు / లాయర్ ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కొండూరు శేషారెడ్డి, బి.కాం., బి.ఎల్.,
అప్పీలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Hon'ble Principal District Judge Cum Motor Accidents Claims Tribunal : Nellore
I.A.No. 634 / 2025 in M.V.O.P.No. 42 / 2024
and
I.A.No. 635 / 2025 in M.V.O.P.No. 42 / 2024
and
I.A.No. 638 / 2025 in M.V.O.P.No. 42 / 2024

1. Anantharaju Audi Lakshmi
and 2 others - Petitioners / Claimants

Versus

1. K.Seeta Lakshmamma (Died)
2. Royal Sundaram General Insurance Co. Ltd., Rep.by its Branch Manager, Vijayawada
- Respondents / Respondents
3. K.Anupama - Respondent/ Proposed Respondent

Notice to 3rd Respondent

K.Anupama,
W/o **Mokshagundam Suresh Babu,** Housing Board Colony, Kallurupalli, Nellore Rural Mandal.

పై నెంబరున పిటిషనర్లు/క్లయిమెంట్స్ M.V.O.P.No. 42/2024లో 1వ రెస్పాండెంట్ అయిన సీతాలక్ష్మమ్మ చనిపోయినందున ఆమె వారసులుగా మిమ్మల్ని సమయానికి చేర్చనందులకు గాను అబేట్‌మెంట్ అయినందున, అబేట్‌మెంట్ ఆర్డర్‌ని రద్దు చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం I.A.No.634/2025 మరియు అబేట్‌మెంట్ ఆర్డర్‌ని రద్దు చేయమని కోరుతూ I.A.No.635/2025 మరియు చనిపోయిన సీతాలక్ష్మమ్మ వారసులుగా మిమ్మల్ని ప్రపోస్డ్ పార్టీ (3వ రెస్పాండెంట్)గా చేర్చమని కోరుతూ I.A.No. 638/2025 అను నెంబర్లు గల పిటిషన్‌లు దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లలో మీకు నోటీసు నిమిత్తం **తే09-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.ఎల్.నారాయణ రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనర్లు / క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Hon'ble Principal District Judge Cum Motor Accidents Claims Tribunal : Nellore
I.A.No. 639 / 2025 in M.V.O.P.No. 41 / 2024
and
I.A.No. 643 / 2025 in M.V.O.P.No. 41 / 2024
and
I.A.No. 646 / 2025 in M.V.O.P.No. 41 / 2024

Tallapalli Nagamani - Petitioner / Claimant

Versus

1. K.Seeta Lakshmamma (Died)
2. Royal Sundaram General Insurance Co. Ltd., Rep.by its Branch Manager, Vijayawada
- Respondents / Respondents
3. K.Anupama - Respondent/ Proposed Respondent

Notice to 3rd Respondent

K.Anupama,
W/o **Mokshagundam Suresh Babu,** Housing Board Colony, Kallurupalli, Nellore Rural Mandal.

పై నెంబరున పిటిషనరు/క్లయిమెంట్ M.V.O.P.No. 41/2024లో 1వ రెస్పాండెంట్ అయిన సీతాలక్ష్మమ్మ చనిపోయినందున ఆమె వారసులుగా మిమ్మల్ని సమయానికి చేర్చనందులకు గాను అబేట్‌మెంట్ అయినందున, అబేట్‌మెంట్ ఆర్డర్‌ని రద్దు చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం I.A.No.639/2025 మరియు అబేట్‌మెంట్ ఆర్డర్‌ని రద్దు చేయమని కోరుతూ I.A.No.643/2025 మరియు చనిపోయిన సీతాలక్ష్మమ్మ వారసులుగా మిమ్మల్ని ప్రపోస్డ్ పార్టీ (3వ రెస్పాండెంట్)గా చేర్చమని కోరుతూ I.A.No. 646/2025 అను నెంబర్లు గల పిటిషన్‌లు దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లలో మీకు నోటీసు నిమిత్తం **తే09-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.ఎల్.నారాయణ రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు / క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

విఆర్‌ఒపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కొడవలూరు

కొడవలూరు మండలం, యల్లా య పాలెం గ్రామ రెవెన్యూ అధికారి వెంక టేశ్వర్లు ప్రజలకు అందుబాటులో ఉండ కుండా పనిచేయకుండా తిరుగుతు న్నాడని గిరిజన బాధ్యతరాలు చౌటూరు లక్ష్మి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఫిర్యాదు చేశారు. తన భర్త మల్లి ఆర్నెల్ల కిందట మరణించాడని అప్పటి నుండి విఆర్‌ఒ చుట్టూ తిరుగుతుంటే డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయకుండా తిప్పుతున్నట్లు చెప్పారు. డెత్ సర్టిఫికెటు ఇవ్వకపోవడంతో తనకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న వితంతూ పెన్షన్ రాలేదన్నారు. యల్లాయపాలెం పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ లో తనకున్న 50 సెంట్లు భూమికి పట్టా ఇవ్వకుండా విఆర్‌ఒ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విఆర్‌ఒ పై తగు చర్యలు తీసుకుని తమలాంటి పేదలకు న్యాయం చేయాలని కోరారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తూర్పు బోయమడుగుల ప్రాథమిక పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వెంగయ్యను డిఇఒ ఆర్.బాలాజీ రావు బుధవారం సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఎంఇఒ రమేష్‌కు జారీ చేశారు. గురువారం ఎంఇఒలు ఇద్దరు తూర్పు బోయమడుగుల ప్రాథమిక పాఠశాలకు వెళ్లి అక్కడ జరిగిన సంఘటన గురించి గ్రామస్తులను, తోటి ఉపాధ్యాయులను జరిగిన విషయాల గురించి ఆరా తీశారు. అనంతరం సస్పెన్షన్ ఆర్డర్‌ను స్కూల్ ప్రధానోపాధ్యాయుడికి ఒక కాపీని, స్కూల్ గోడకు ఒక కాపీని అంటించారు. ఒరిజినల్ సస్పెన్షన్ ఆర్డర్‌ను వెంగయ్య ఇంటి అడ్రస్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించారు.

పేద విద్యార్థినికి చేయూత

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని అనంతపురం గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థి పాగాల శృతికి మాజీ ఎంపిపి కటారి రమణయ్య చేయూతనందించారు. 2025లో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ఒంగోలు ట్రిపుల్ ఐటి కళాశాలలో సీట్ సాధించింది. శృతి చదువుకు ఆర్థిక పరిస్థితి సహకరించక పోవడంతో దాతల సహకారం కోసం ఎదురుచూస్తుంది. పత్రికల ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపిపి కటారి రమణయ్య తానున్నానంటూ గొప్ప మనసుతో ఆ కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నానని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలను ఆచరిస్తూ పి4లో భాగంగా మార్గదర్శకులుగా పాగాల శృతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా ఎన్నుకొని సుపరిపాలనలో తొలి అడుగు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మంత్రి ఆనం సహకారంతో ఆర్‌డిఒ పావని ఆధ్వర్యంలో పాగాల వృతి కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. మాజీ ఎంపిపి రూ.50వేలు చెక్కును ఆ కుటుంబానికి మంత్రి ఆనం చేతుల మీదగా అందజేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందినప్పటికీ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సీట్ సాధించిన విద్యార్థినిని మంత్రి రామనారాయణ రెడ్డి, ఆర్‌డిఒ పావని అభినందించారు.

బిజెపి పాలనలో మహిళలపై అఘాయిత్యాలు తీవ్రం

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అఘాయిత్యాలు హత్యలు తీవ్రతరం అయ్యాయని ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, నగర కార్యదర్శి కత్తి పద్మ అన్నారు. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నగర 16వ మహాసభలు 16 డివిజన్ గుర్రాలు మడుగు సంఘం ప్రాంతంలో కామ్రేడ్ జక్కా పార్వతమ్మ నగర్, కామ్రేడ్ షేక్ బి బి జాన్ ప్రాంగణంలో నిర్వహించారు. ముందుగా మహిళా సంఘం నగర అధ్యక్షురాలు ఎన్.వి.సుబ్బమ్మ ఐద్వా జెండాను ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బీ, నగర కార్యదర్శి కత్తి పద్మలు మాట్లాడుతూ నగరంలో మహిళా సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు రూపొందించుటకే మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మహిళా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అఘాయిత్యాలు హత్యలు తీవ్రతరమయ్యాయన్నారు. దళిత మహిళలు,ముస్లిం మహిళలను వివస్త్రలను చేసి అనేక ప్రాంతాలలో అత్యాచారాలు హత్యలు బహిరంగంగా మతోన్మాద మూకలు చేస్తున్నాయ న్నారు. వారి ఆగడాలకు అంతులేకుండా పోయిందన్నారు. వీటి పట్ల కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ పరోక్షంగా బలపరుస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన మద్యం పాలసీ పేరుతో మద్యాన్ని ఏరులై పారిస్తుందన్నారు. ఫలితంగా అనేక కాపురాలు చిన్నాభిన్నమవుతు న్నాయన్నారు. మహిళలను సామాజికంగా ఆర్థికంగా అభివద్ధి చేస్తామని ప్రచార ఆర్భాటాల తప్ప ఫలితం శూన్యమని అన్నారు. సూపర్ సిక్స్ నినాదాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు వాటిని సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. పొదుపు మహిళలకు ఆర్థిక చేయూతనందించడంలో పూర్తిగా కూటమి ప్రభుత్వం విఫలమైనదని అన్నారు. వడ్డీ మాఫీ రుణమాఫీ అమలు చేయడం లేదని అన్నారు. వివిధ రకాల యాప్లు సర్వేల పేరుతో పొదుపు మహిళలపై తీవ్ర పనిభారం మోపుతున్నార న్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు దాడులు పెరిగాయని అన్నారు. పురుషులతో సమానంగా వేతనాలు ఇవ్వడంలో పూర్తి వివక్షత కొనసాగుతున్నదని అన్నారు. వీటన్నిటి పరిష్కారం కోసం భవిష్యత్తులో నెల్లూరు నగరంలో మహిళలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి శివకుమారి, రూరల్ అధ్యక్షులు వరలక్ష్మి, నెల్లూరు నగర నాయకులు కే సంపూర్ణమ్మ, టీ భాగ్యమ్మ, షేక్ నాజున్ని, ఆదిలక్ష్మి, మహమ్మదా, షాహిన్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రజిని, కామాక్షమ్మ, మహిళా సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం

మద్యపానాన్ని నిషేధించాలి

మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం

మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధిస్తున్నారని, ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మద్యపానాన్ని నిషేధించాలని మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నెల్లూరు నగర 16వ మహాసభల సందర్భంగా జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధిస్తున్నారని అన్నారు. ఈ మధ్య జరిగిన ఆపరేషన్ సింధూరులో ముస్లిం మైనారిటీకి చెందిన ఒక మహిళా కమాండర్ అంత పెద్ద ఆపరేషన్ నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఖజానా నింపుకోవడం కోసం మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని దీనివల్ల అనేక కాపురాలు సర్వనాశనం అవుతున్నాయని అన్నారు. ఆదాయ వనరుల మధ్యన్ని చూడడం సమాజంలో జరుగుతున్న పరిణామాలు పరిస్థితులను ప్రభుత్వాలు లెక్కచేయకపోవడం విచారకరమన్నారు. మద్య నిషేధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులం మతం పేరుతో విభజనను సష్టించాలని ప్రయత్నం చేస్తున్నదని వాటికి వ్యతిరేకంగా ప్రజలలో ఐక్యత సాధించే ప్రయత్నాన్ని ఐద్వా చేయాలని పిలుపునిచ్చారు. సంఘటిత ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఎన్నికైన నూతన కమిటీకి, నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

ఐద్వా నగర నూతన కమిటీ ఎన్నిక

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నెల్లూరు నగర నూతన కమిటీని 37 మంది తో ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది. నూతన అధ్యక్షులుగా ఎన్.వి.సుబ్బమ్మ, కార్యదర్శిగా కత్తి పద్మ, కోశాధికారిగా షేక్ నాజున్ని లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆఫీస్ బేరర్స్‌గా కె.సంపూర్ణమ్మ, ఎన్ ఆదిలక్ష్మి, భార్గవి, షేక్ షాహిన్, తాళ్లూరు భాగ్యమ్మ, సి.హెచ్.రమణమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎన్నికైన నూతన కమిటీ

సభ్యత్వం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఉదయగిరి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శుక్రవారం కూడా ఈ సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఉదయగిరి పట్టణం దాసరపల్లి అప్పసముద్రం గ్రామాలలో సభ్యత నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ సభ్యత్వాలు నమోదు చేసుకొని సమస్యల పరిష్కారానికి చేపట్టే ఉద్యమాలకు సహరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, ఉదయగిరి యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు మున్నా, ప్రధాన కార్యదర్శి హనీఫ్, ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, యుటిఎఫ్ సభ్యులు ఫణి, రామకృష్ణ, సురేష్, రామాంజనేయులు, దుర్గాప్రసాద్, ఖాదర్ భాషా పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

- 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి
- సిఐటియు నగర కమిటీ పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు

అఖిలభారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్ లో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణకై అఖిలభారత కార్మిక సంఘాలు సమ్మెకు పులుపునిచ్చాయన్నారు. ఈ సమ్మె స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు అందజేయాలని, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ ఆపాలని, కష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాలని, అసంఘటిత రంగ కార్మికులకు, రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, కార్మికులకు పెండింగ్ ఉన్న క్లెయిమ్స్ వెంటనే చెల్లించాలని, రవాణా రంగ కార్మికులకు గుదిబండగా మారిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, 10 గంటల పని విధానాన్ని విరమించుకోవాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, మద్దతు ధరకు ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఓ పి ఎస్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యాలయ సభ్యులు మూలం ప్రసాద్, బి రాంబాబు, పి సుధాకర్, నాయకులు పి సూర్యనారాయణ, కామాక్షమ్మ, రజనీ, బసవయ్య, ఈశ్వరయ్య, రాజా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రమేష్ మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు మట్టిపాటి శ్రీనివాసులు కామాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కళాశాలల్లో విష సంస్కృతి..!

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన కళాశాలలు విష సంస్కృతికి కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలున్నాయి. విద్యావేత్తలు రాజకీయాల్లోకి రావడంతో ప్రభుత్వాలు కళాశాలలపై పర్యవేక్షణ పెట్టడం లేదు. కార్పొరేట్, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలలు చెప్పిందే చదువు.. రూ.లక్షల్లో ఫీజులు కట్టించుకొని విద్యార్థులకు కనీస వసతులు ఇవ్వడం లేదనే ప్రచారం ఉంది. కనీసం మరుగుదొడ్ల శుభ్రత కనిపించడం లేదు. క్రీడా ప్రాంగణాలు విద్యార్థులు మరిచిపోయి ఎన్నోయేళ్లు అవుతున్నాయి. ఇటీవల కాలంలో ఇంజినీరింగ్, ఇంటర్ కళాశాలల్లో విష సంస్కృతి రాజ్యమేలుతోంది. విద్యాలయాల్లో గంజాయి. మద్యం, మత్తుపదార్థాలు యథేచ్ఛగా దొరుకుతున్నాయని తెలుస్తోంది. ఈ కారణంతో చదువుకోవాలని వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రౌడీ బ్యాచ్‌లు సాగుతున్నాయి. కొందరు విద్యార్థులు ఇలాంటి ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల విశ్వసాయి. నారాయణ, ఆదిశంకరా కాలేజీల్లో జరిగిన ఆత్మహత్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి...

- లక్షల్లో ఫీజులు..కనీస వసతులు మృగ్యం
- ప్రభుత్వ పర్యవేక్షణ నిల్
- గంజాయి.. మద్యం.. మత్తుపదార్థాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

విద్యాలయాలు విద్యార్థులకు నరక కూపాలుగా మారుతున్నాయి. ఒకప్పుడు ప్రయివేటు కళాశాలు, ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం ప్రభుత్వ అధికారులను చూసి హడలెత్తిపోయే పరిస్థితులుండేవి. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే కనీసం అప్పుడప్పుడు తనిఖీలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. నారాయణ విద్యా సంస్థ అధినేత పి.నారాయణ రాజకీయాల్లో రావడం, మంత్రి కావడంతో ఇతర విద్యా సంస్థలు నారాయణకు ఏమైతే మాకు అదే జరుగుతుందనే ధోరణి కనిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి లక్షలు ఫీజులు వసూళ్లు చేస్తున్న జిల్లాలోని ఇంజినీరింగ్, ఇంటర్ కాలేజీల్లో కనీస వసతులు కనిపించడం లేదు. ఏ ఒక్క విద్యా సంస్థలో మరుగుదొడ్లు సరిగా లేవు. గొళ్లెం లేని మరుగుదొడ్లు దర్శనమిస్తాయి. విద్యార్థులు మౌనంగానే భరిస్తున్నారు. కాలేజీ హాస్టళ్లలో అయితే వందల మంది విద్యార్థులకు పదుల సంఖ్యలో మరుగుదొడ్లు లేవు. గదులు అంతంత మాత్రమే. పశువుల దొడ్డి కన్నా దారుణంగా ఉన్న విద్యా సంస్థలు నగరంలో నడుస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా కష్టాలను భరిస్తూ చదువుకుంటున్నారు. అనేక మంది బయటకు ,చెప్పలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు ఎప్పుడో తమ విధులను మరిచిపోయారు. ఒకప్పుడు విద్యాశాఖ అధికారులను చూసి బయపడిపోయే విద్యా సంస్థలు ఇప్పుడు, ప్రయివేటు విద్యా సంస్థలను చూసి వణికిపోతున్నారు. “సార్ మేం ఏం చేయగలం. ఒకప్పుడు మమ్మల్ని చూసి భయపడేవారు. ఇప్పుడు వాళ్లను చూసి భయపడిపోతున్నాం., అధికార పార్టీల అండదండలు అలా ఉన్నాయి. మా చేతిలో ఏం లేదు ” అధికారులు వాపోతున్నారు. వసతులు, భోజనం, మరుగుదొడ్లు, అంశాలు అలా ఉంచితే ఇటీవల కాలంలో విద్యార్థుల్లో ఆందోళనకర పరిస్థితులు కనిపిస్తున్నాయి. గంజాయి. మద్యం, మత్తు పదార్థాలు విద్యార్థుల చేతికి అందుతున్నట్లు తెలుస్తోంది. యాజమాన్యాలు ఏం చేయలేని స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది..

విశ్వసాయి కళాశాలలో హస్టల్ గదిలో దుస్థితి

“విశ్వసాయి”లో ఎం జరిగింది...?

నగరంలోని విశ్వసాయి కాలేజీలో ఇటీవల ఇద్దరు విద్యార్థుల మృతిపై అనుమనాలు కలుగుతున్నాయి. రేవంత్ హాస్టల్‌లో ఉరివేసుకొని మృతి చెందినట్లు యాజమాన్యం చెబుతోంది. తల్లిదండ్రులు తమ బిడ్డకు హత్య చేశారని, న్యాయం చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. ఇటీవల కొద్ది రొజులుగా ధనలక్ష్మీపురం విశ్వసాయి హాస్టల్లో కొందరు విద్యార్థులు మత్తు పదార్థాలు సేవించి సాటి విద్యార్థుల పట్ల అమానుంగా వ్యవహరిస్తున్నారని సమాచారం. కొద్ది రోజులుగా రేవంత్‌పై అనుచిత ప్రవర్తను తల్లిదండ్రులకు చెప్పారు. యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ఆ విద్యార్థి మృతి చెందారు. ఇక్కడే అనుమనాలు రెక్కిస్తున్నాయి. ఒక రూమ్‌లో ఒకే విద్యార్థి ఎందుకు ఉన్నారు. ఉరి చేసుకున్నట్లు ఉన్న ప్రదేశంలో ఆ పరిస్థితులు ఎందుకు కనిపించడం లేదు. రూమ్‌లో చనిపోయినట్లు చిత్రీకరిస్తే అక్కడ ఉండే విద్యార్థులంతా బాధ్యులవుతారనే యాజమాన్యం ఇలా చేసిందనే అనుమానం కలుగుతోంది. తల్లిదండ్రులు పడుతోన్న మనోవేదనను ఎవరూ పట్టించుకోవడం లేదు. చదువుకోడానికి వచ్చిన కొందరు విద్యార్థులపై అకతాయిల ప్రవర్తనపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. విద్యాలయా ల్లో జరుగుతోన్న విషసంస్కృతిపై యాజమాన్యం, పోలీసులు, విద్యాశాఖ అధికారులు స్పందించపోతే విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలకు అందజేయబడ్డ నోటు పుస్తకాలను డి.సి.పల్లి ప్రాథమిక పాఠశాల, చుంచులూరు, కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలలలో జరిగిన కార్యక్రమాలలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ ట్రస్టు ద్వారా విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, విజయభాస్కర్, రవీంద్ర, ట్రస్టు సభ్యులు శేషారెడ్డి, గోవిందరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.వి.రమణయ్య, రవీంద్ర కుమార్, యానాది రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఈశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

జనహిత వాత్సల్య ఆశ్రమంలో డాక్టర్ సిఎస్ శ్రీనివాస్‌రాజు జన్మదినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

వనంతోపు సెంటర్‌లో ఉదయం 9 గంటలకు జనహిత వాత్సల్య ఆశ్రమ నందు తల్లిదండ్రులు లేని అనాధ బాలల మధ్యలో నిరాడంబరంగా దేశస్థాయిలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ గుండె వైద్యనిపుణులు, కిమ్స్ కార్పొరేట్ హాస్పిటల్, డాక్టర్ సి.యస్. శ్రీనివాస్ రాజు పుట్టిన రోజు వేడుకలు వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు పలువురు దాతలు సహకారంతో వాత్సల్య పిల్లలకు విద్యలో తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పెద్దలు ఏం చేస్తే పిల్లలు అవి అనుసరిస్తూ ఉంటారని, తన పిల్లలకు సైతం అదే చెబుతుంటానని, ఉన్నంతలో నలుగురికి సహాయపడుతూ ఉండాలని, అదేవిధంగా వాత్సల్య ఆశ్రమ నందు మెరిట్ గా ఉండే విద్యార్థులకు మెడిసిన్ వైపు వచ్చే విద్యార్థులకు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. గల్ఫ్, ఫారిన్ కంట్రీస్ లో లక్షలాది రూపాయలు సంపాదించే గౌరవప్రదమైన నర్సింగ్ ప్రొఫెషన్ ఉందని, ఎక్కువ మందిని నర్సింగ్ వైపు ప్రోత్సహించాలని, నర్సింగ్ చేసిన విద్యార్థులను కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి జాబ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. లక్షలాది మందికి గుండె సంబంధిత ఆపరేషన్లు, అత్యవసర వైద్యం అందజేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ప్రాణదాత డాక్టర్ సి.ఎస్. శ్రీనివాస రాజు పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం వాత్సల్య ఆశ్రమం నందు నిర్వహించడం పిల్లల మధ్యలో కేక్ కట్ చేయడం, పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో భాగంగా వారందరికీ మంచి సందేశాన్ని ఇవ్వడం దీంతోపాటు పిల్లల విద్యాభివద్ధిలో కొంత సహకారాన్ని అందించాలనే లక్ష్యంతో పుట్టినరోజు సందర్భంగా 50 వేల రూపాయలు చెక్కును యాజమాన్యానికి అందజేయడంతో పాటు రైన్ కోట్, బుక్స్ పిల్లలకు అందజేయడం జరిగింది అని ఇలాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న వారి విశిష్ట ఆరోగ్య సేవలను ఏపీ హంస

జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు కొనియాడారు, అనంతరం ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు డాక్టర్ సి.యస్. శ్రీనివాస రాజు ని చేజర్ల సుధాకర్ రావు ఏపీ హంస జిల్లా అధ్యక్షులు (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ జీవి పుల్లారెడ్డి, వాత్సల్య ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు శ్రీనివాసరాజు సతీమణి శ్రీమతి సి రమాదేవి, కుటుంబ సభ్యులు వి. నందకిషోర్ బాబ్జి, హేమలత పిల్లలకు కేకు, రైన్ కోట్, బుక్స్ ఎగ్జామ్ మెటీరియల్ అందజేయడం జరిగింది. సేవా టీం నిర్వాహకులు పరిమళ, ఆశ్రమ సిబ్బంది మల్లికార్జున, గిరి తదితరులు పాల్గొన్నారు

మ్యాప్‌ను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

కేటాయించిన ప్రదేశాలలోనే వాహనాలు పార్కింగ్

ప్రజాశక్తి-నెల్లూరు

దర్గాకు వచ్చే యాత్రికుల వాహనాల కొరకు కనీస సదుపాయాలతో పార్కింగ్ ప్రదేశాలను కేటాయించడమైందని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. గురువారం ఆయన దర్గా ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ యాత్రికులు తమ వాహనాలను కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలన్నారు. బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరగనున్నది. ఇందుకు రాష్ట్రం నుంచే కాకుండగా దేశంలోని వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నందున అందుకు తగ్గట్లుగా నెల్లూరు జిల్లా పోలీసు యంత్రాంగం తగు సదుపాయాలతో అన్ని ఏర్పాట్లచేశామన్నారు. చెన్నై, బెంగుళూరు, తిరుపతి నుండి గూడూరు మీదుగా వచ్చే ఆర్‌టిసి బస్సులను అయ్యప్పగుడి సెంటర్-అయ్యప్పగుడి ఫ్లై ఓవర్ భక్తవత్సలనగర్, అన్నమయ్య సర్కిల్ , ముత్తుకూరు రైల్వే అండర్ బ్రిడ్జి- ఏసి మార్కెట్, ఆర్‌టిసి డిపో కు చేరుకోవాలన్నారు. పొదలకూరు రోడ్డు సర్కిల్ వైపు నుండి వచ్చే ఆర్‌టిసి బస్సులను డైకాస్ రోడ్డు నుండి నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి సర్కిల్ నుండి అయ్యప్ప గుడి సర్కిల్ నుంచి భక్తవత్సల నగర్, ముత్తుకూరు రైల్వే అండర్ బ్రిడ్జి , ఏసి మార్కెట్, ఆర్‌టిసి డిపోకు చేరుకోవాలన్నారు. జొన్నవాడ వైపు నుండి వచ్చే ఆర్‌టిసి బస్సులను పుట్టాయ ఎస్టేట్, ఎస్‌టి జోసెప్ స్కూల్ మీదుగా-బోస్ బొమ్మ గాంధీ బొమ్మ- ములుముడి బస్టాండ్, ఏసి మార్కెట్, ఆర్‌టిసి డిపోకు చేరుకోవాలన్నారు. బట్వాడి పాలెం నుండి పోలీసు ఆఫీసు మీదుగా వెళ్ళే వాహనాలను మూలాపేట వైపు నుండి ఆర్‌టిసి బస్టాండ్ చేరుకోవాలన్నారు. డైవర్ట్ చేయడమైనది. కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ నుంచి డికెడబ్ల్యూ కళాశాల వైపు వాహనాలు ప్రయాణించేందుకు అనుమతిలేదన్నారు. 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు నెల్లూరు నగరంలోకి ఎటువంటి భారీ వాహనాలను అనుమతి లేదన్నారు. ప్రజలు, భక్తులు, అధికారులు పై తెలిపిన సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

వాహనాల పార్కింగ్ వివరాలు

5వ తేది నుంచి 10వ తేది వరకు బారాషాహీద్ దర్గా నందు రొట్టెల పండుగ జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకోని వచ్చే యాత్రికులు తమ వాహనాలను అధికారులు సూచించిన ప్రాంతాలల్లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. చెన్నై, గూడూరు వైపు నుండి వచ్చు వాహనదారులు తమ వాహనాలను అయ్యప్పగుడి వద్ద నుండి మినీ బైపాస్ మీదుగా డి-మార్ట్ పక్కన ఉన్న సైన్స్ పార్క్ లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. అయ్యప్పగుడి నుండి నేరుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్క్ చేసుకొనవలెను. విజయవాడ, కావలి, కడప, ఆత్మకూరు, బుచ్చి వైపు నుండి వచ్చు వాహనదారులు తమ వాహనాలను ఎన్‌హెచ్-16 మీదుగా ఎస్‌విజిఎస్ కాలేజ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్క్ చేసుకొనవలెను. జొన్నవాడ మీదుగా వచ్చు వాహనదారులు తమ వాహనాలను డిఎస్ఎన్ మినీ ఫంక్షన్ హాల్ ముందు, వెనుక ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్క్ చేసుకోవాలన్నారు. రాపూరు, పొదలకూరు వైపు నుండి వచ్చు వాహనదారులు తమ వాహనాలను ప్రసార భారతి నందు యేర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్క్ చేసుకోవాలన్నారు. వాహనదారులు తిరుగు ప్రయాణము కూడా పైన తెలిపిన మార్గములలోనే వెళ్లవలెను. అన్నీ పార్కింగ్ ప్రదేశాలలో భక్తుల సౌకర్యార్థం బయో-టోయిలెట్స్, టెంట్లు, త్రాగు నీరు వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బట్వాడిపాలెం సెంటరు, డిపిఓ జంక్షన్, కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్, పొదలకూర్ రోడ్ జంక్షన్ ల వద్ద నుండి దర్గా వైపునకు అనుమతి (వెహికల్ పాస్) లేని వాహనాల ప్రవేశం అనుమతి లేదన్నారు.

పలుచోట్ల 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, దిగ్విజయంగా సుపరిపాలనలో తొలి ఏడాది పూర్తి చేసుకున్నామని, ఇది ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వ విజయంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం చేజర్లలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. తొలుత చేజర్లకి విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు అపూర్వ స్వాగతం పలికారు. చేజర్ల బస్టాండ్ సెంటర్లోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి, ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులర్పించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి ఆనం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత , ఆర్‌డిఒ బి.పావని, తహశీల్దార్ మురళి, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరి నాయుడు, సోమశిల కాలవ చైర్మన్ ఏలూరు కేశవ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు రావి పెంచల రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్, సొసైటీ అధ్యక్షులు భూదళ్ళ వీర రాఘవరెడ్డి, ఎంపిపి తుమాటి విజయభాస్కర్ రెడ్డి, చేజర్ల సర్పంచ్ ఆవులు వెంకటేశ్వర్లు, రావి లక్ష్మీనరసారెడ్డి, జయంతుల నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

దుత్తలూరులో..

ప్రజాశక్తి-దుత్తలూరు : గత వైసిపి ప్రభుత్వంలో, వ్యవస్థలను, విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి సంక్షేమం వైపు మళ్లించిన విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం నర్రవాడ గ్రామం బిసి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎంఎల్ఎ శ్రీకారం చుట్టారు. ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మాజీ మండల కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్రీ కూర్తి రవీంద్రబాబు, మాజీ జెడ్‌పిటిసి చీదర్ల మల్లికార్జున, కొత్తపేట ఎంపిటిసి తాళ్లూరి దయానందం సొసైటీ అధ్యక్షులు అన్నపరెడ్డి వెంగళరెడ్డి, మల్లంపాటి గురవయ్య నాయుడు, మాదాల తిమ్మయ్య, అధికారులు, ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో చేపట్టిన మొదటి ఏడాది పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గడపగడపలో ప్రజల నుండి ఆపూర్వ ఆదరణ విశేష స్పందన లభిస్తుందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని దిలార్ భావి వీధిలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. మొదటిగా

ఉదయగిరిలో..

ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాలతో వివరించారు. వితంతు వద్ధాప్య దివ్యాంగ పెన్షన్లు ఉన్నాయని ఆరా తీశారు. తల్లికి వందనం పథకం వస్తుందా అని విద్యార్థినీ విద్యార్థుల తల్లులను అడిగి తెలుసుకున్నారు. పలువురు ఎంపి, ఎంఎల్ఎ దృష్టికి స్థానికంగా ఉండే సమస్యలను తీసుకొచ్చారు. స్పందించిన ఇరువురు పరిష్కరించేందుకు ఆయా శాఖల వారికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ బయన్న, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, ఎస్‌సిసెల్ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట

విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి సాధారణ బదిలీలపై వెళ్లిన వై.కళ్యాణి, ఎన్, నీరజ, పి, శ్రీవాణి, జి.సుభాషిని, యు.విజయలక్ష్మి, బి షీలాకరెన్‌లను జెడ్‌పిపిహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఎంఇఒ జయమ్మ మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు విశేష సేవలు అందించి సాధారణ బదిలీలపై వెళ్లడం విద్యార్థులకు ఉపాధ్యాయులకు బాధాకరంగా ఉందని, ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లగా చూసుకుని వారికి ఉత్తమ విద్యను అందిచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ, కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి పి.నరసింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-దుత్తలూరు

రాష్ట్రంలో వివిధ కళాశాలల్లో ఎంతోమంది న్యాయ విద్యను పూర్తి చేసుకుని న్యాయసాధన మొదలు పెడుతున్నారని ఉదయగిరి న్యాయవాది మహేంద్రబాబు మోడీ వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ సాధన మొదలుపెట్టిన జూనియర్ న్యాయవాదులకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. అనేక మంది న్యాయవాదులు సరైన వేతనం లభించక ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ న్యాయవాదుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం రూ.5వేల భృతిని అందించిందని గుర్తుచేశారు. గత ఎన్నికల సమయంలో కూటమి నేతలు రూ.5వేలను రూ.10వేలు చేస్తామని వాగ్దానం చేశారని, జూనియర్ న్యాయవాదుల ఇబ్బందుల దృష్ట్యా వాగ్ధానాన్ని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తే ఆర్థిక ఇబ్బందులతో ఎంతోమంది న్యాయవాద వృత్తికి దూరమయ్యే ప్రమాదముందని, ఈ చర్య సామాన్య ప్రజానీకానికి న్యాయాన్ని దూరం చేస్తుందని మహేంద్రబాబు మోడీ ఆవేదన వ్యక్తం చేశారు.

తడి, పొడిచెత్తలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

కావలి మండలం సిరిపురం గ్రామ పంచాయతీ మెయిన్‌లో తడి చెత్త, పొడి చెత్త, ఐవిఆర్ఎస్ కాల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సి.హెచ్. శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థులు హ్యాండ్ వాష్ చేసుకొని ఆహారం తినాలని యుపిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అస్మా అన్నారు. గురువారం డాక్టర్ ఎస్.కె.అస్మా ఎపి రెసిడెన్షియల్ గర్ల్స్ హాస్టల్లో విజిట్ చేశారు. స్కూల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు ఇచ్చారు. అలాగే సీజనల్ వ్యాధులు గురించి డెంగీ, మలేరియా, చికున్ గున్యా, టైఫాయిడ్, కామెర్లు, లాంటి వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అలాగే హాస్టల్ ఉన్న విద్యార్థులకు వసతులు గురించి విద్యార్థులతో చెప్పారు. హాస్టల్‌లో బాత్రూంలో లెట్రిన్‌లు, కిటికీలకు మెస్‌లు ఉన్నాయో లేవో డాక్టర్ అస్మా ఎఎన్ఎం సిబ్బంది తనిఖీ నిర్వహించారు. హాస్టల్‌లో అన్ని వసతులు ఉన్నవి అలాగే వంటశాలను పరిశీలించి అక్కడ సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేశారు. విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి తెలియజేయడం జరిగింది అలాగే మున్సిపల్ వాటర్ గానీ లేదా క్యాన్ వాటర్ మాత్రమే తాగాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతుంటే వెంటనే యుపిహెచ్‌సికి రావాలని తెలియజేశారు. అలాగే మున్సిపాలిటీలో ఉన్న హాస్టల్లో వ్యాధులపై తగు సూచనలు చేస్తూ విద్యార్థులకు అవగాహన సదస్సులో ప్రతివారం నిర్వహిస్తున్నామని ఏ హాస్టల్లో విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడుతున్న వెంటనే ఎఎన్ఎంకు లేదా ఆశ కార్యకర్తకు తెలియజేయాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతుంటే వెంటనే అక్కడ వైద్య శిబిరం నిర్వహిస్తామని యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిచ్ఇఒ ఎస్.సుధాకర్, ఎంపిహెచ్ఎస్ (ఎఫ్) యు.పార్వతమ్మ, ఎంపిహెచ్ఎ (ఎం) జి.రవీంద్ర రెడ్డి, ఎఎన్ఎం ఎస్‌కె సుబాని బేగం, ఆశాలు ధనలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

భోజనం వడ్డిస్తున్న నాయకులు

బుడంగుంటలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు కర్నాటి అనూరాధ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు, కోడలు కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ కర్నాటి నాగ భార్గవి దంపతులు గురువారం బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ కర్నాటి రోహిత్ మాట్లాడుతూ వారి తల్లి కర్నాటి అనూరాధ జ్ఞాపకార్థంగా పేదలకు అన్నదానం చేసినట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా తల్లి అనూరాధ పేరుపై పేదలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు.

నాయకులతో రామిరెడ్డి సమీక్ష

ప్రజాశక్తి-కావలి

దగదర్తి మండల వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలతో గౌరవ కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తన నివాసం వద్ద ఉన్న క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దగదర్తి ఎంపిటిసి తాళ్లూరు సరస్వతమ్మ కుమారుడు తాళ్లూరు శేఖర్ నాయుడు, వెలుపోడు ఎంపిటిసి మద్దెల రాజా భర్త మద్దెల దయాకర్, దామవరం ఎంపిటిసి వట్టికాళ్ల తిరుపతి యాదవ్ అన్న కుమారుడు వట్టికాళ్ళ మాధవ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి అనంతసాగరం

మండలంలోని సోమశిల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిగ్రామాలలో శుక్రవారంవిద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎఇ ఎం.సురేష్ బాబు గురువారం తెలిపారు. గోవిందమ్మపల్లి ఫీడర్‌లో విద్యుత్ సరఫరా లైన్లో మరమ్మతులు కారణంగా మధ్యాహ్నం 2గంటలు నుంచి సాయంత్రం 6 గంటల గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఇవ్వనున్నట్లు తెలిపారు. సోమశిల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రజలు విద్యుత్ సరఫరా నిలిపివేతకు సహకరించాలని కోరారు.

ఎంఎల్ఎ కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఎంఎల్ఎకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డులో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డికి విగ్రహావిష్కరణ కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, మోహన్ రంగా మెమొంటోను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాసరావు, పసుపులేటి బాబురావు, ఆలా శ్రీనివాసరావు, లింగం మాల్యాద్రి, పసుపులేటి శ్రీనివాసరావు, కాపు నేతలు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కండ్రిక గ్రామంలో గురువారం కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందింది. గ్రామస్తుల సమాచారం మేరకు చుక్కల దుప్పి తాగునీటి కోసం గ్రామంలోకి వచ్చింది. కుక్కలు వెంటాడి తీవ్రంగా గాయపరచడంతో మృతి చెందింది. గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి వచ్చి దుప్పిని పరిశీలించి అటవీ ప్రాంతంలో ఖననం చేశారు.

చక్రవర్తి, అశోక్‌లకు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి

B. అశోక్ కుమార్

G. నిర్మల్ చక్రవర్తి

స్థానిక విక్రమ సింహ పురి యూనివర్సిటీ పీజీ సెంటర్, కావలి జంతు శాస్త్ర విభాగంలో డాక్టర్ వేమూరి శైలజ ఆధ్వర్యంలో బి.అశోక్, జి.నిర్మల చక్రవర్తి డాక్టరేట్ పట్టాలు పొందారు. అశోక్ చిప్పలేరు వద్ద ఉన్న మడఅడవులులోని చేపలు, నీటి కాలుష్యం మీద పరిశోధన చేశారు. నిర్మలా చక్రవర్తి జిల్లా తీర ప్రాంతంలో లభించే అల్చిప్పలు బయోడైవర్సిటీ, వాటి కణజాలపై కాలుష్య ప్రభావంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధనలు ఆక్వాకల్చర్‌లో ఎంతో ఉపయోగపడతాయని డాక్టర్ శైలజ తెలిపారు. ఈ సందర్భంగా పిజి సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు వీరికి అభినందనలు తెలిపారు.

5న జరిగే రైతు సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ముత్తుకూరు

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలెవెంగయ్య తెలిపారు. గురువారం స్థానిక శ్రామిక భవనంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ముత్తుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మూలి వెంగయ్య మాట్లాడుతూ రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జూలై 5 తేదీ సాయంత్రం 4 గంటలకు నెల్లూరు టౌన్ హాల్ లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న పై ప్రభుత్వాలు ఉక్కు పాదంమోపే టువంటి చట్టాలను తీసుకొస్తుంది

రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వీటన్నిటిని తిప్పికొట్టేందుకు రైతులందరూ ఐక్యం కావాలన్నారు. 5వ తేదీ నెల్లూరు టౌన్ హాల్లో సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ఆల్ ఇండియా రైతు సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బ్రహ్మదేవి మోహన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాధయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతులకు రక్షణ కల్పించాల్సిన కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు భి న్నంగా కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్నాయని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, మూలి వెంగయ్యలు విమ ర్శించారు. కార్పొరేటీకరణ వ్యవ సాయం ప్రభావం అనే అంశంపై ఈ నెల 5వ తేదీ నెల్లూరు టౌన్ హాల్లో జరగనున్న సెమినార్ ను పురస్క రించుకొని రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం వారు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభా లో సుమారు 60 శాతం పైగా వ్యవ సాయ రంగంపై ఆధారపడి జీవిస్తు న్న రైతుల బతుకులు నానాటికీ దు ర్భరమవుతున్నాయని ఆవేదన వ్య క్తం చేశారు. వ్యవసాయంలో పంట లు పండించుకునేందుకు అవసర మైన ఎరువులు, పురుగుమందు లు, విత్తనాలు, డీజిల్,యంత్ర పరిక రాల ధరలు రోజుకి ఆకాశానికి ఎగ బాగుతున్నాయని, కానీ రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. ఇటువంటి క్లి ష్ట పరిస్థితుల్లో రైతులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు కార్పొ రేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. మండ ల సిపిఎంకార్యదర్శి ఈపూ రు లక్ష్మయ్య మాట్లాడారు. సెమినార్ కు ముఖ్య వక్తగా అ మ్రారాం (పార్లమెంట్ సభ్యులు, ఏ ఐ కే ఎస్ జాతీయ ఉపాధ్యక్షు లు) వడ్డే శోభనాద్రీశ్వరరావు (మా జీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్) పాల్గొంటా రని తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మోచేర్ల రాధయ్య, అజ్మ, బొచ్చు వెంకటసుబ్బయ్య, కావేటి నాగరాజు, నరకూ రు సెంటర్ ఆటో యూనియన్ కా ర్యదర్శి గోపి, పాల్గొన్నారు.

తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఎదగాలి

ప్రజాశక్తి-కావలి: సమాజంలో తల్లీబిడ్డ ఆరోగ్యంగా జీవించాలని వైకుంఠపురం అర్బన్ హెల్త్‌సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మేఘనాథ్ చౌదరి పేర్కొన్నారు. కావలి మున్సిపాలిటీ మద్దురుపాడు అంగన్‌వాడీ కేంద్రం ఆవరణంలో డాక్టర్ రామ్ సెంటర్ సహకారంతో వైకుంటపురం అర్బన్ హెల్త్‌సెంటర్. సహకారం ద్వారా చిన్నారులకు టీకాలు వేశారు. అలాగే రక్తహీనత అధిగమించడానికి గర్భిణులకి, టానిక్‌లు, విటమిన్ మాత్రలు అందజేశారు. డాక్టర్ మేఘనాథ్ చౌదరి మాట్లాడుతూ సమతూల్యమైన ఆహారం తీసుకొని వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా ప్రతిఒక్కరూ జీవించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్ పులి రజనీ, చక్రపాణి దంపతులు, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ చట్టం కమిటీ సలహా సభ్యులు ఎం మాలకొండారెడ్డి, వార్డు ఇన్‌ఛార్జులు కొండా వెంకట్రావు, మణి పాల్గొని అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సహాయం పొందాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

వెంగమాంబ సేవలో 'కాకర్ల'

ప్రజాశక్తి-దుత్తలూరు: మండలంలోని నర్రవాడ గ్రామంలో వెలసియున్న నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు 16 రోజుల పండుగ సేవలో ఎంఎల్ఏ కాకర్ల సురేష్ తరించారు. వెంగమాంబ బ్రహ్మోత్సవాలు ముగిసి 16 రోజుల పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఎంఎల్ఏ కాకర్ల సురేష్ అమ్మవారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లపై అధికారులు కమిటీ సభ్యులతో మాట్లాడారు. అనంతరం వరికుంటపాడు మండలం కాకొల్లువారి పల్లె గ్రామ నివాసి మధువన్ గ్రూప్ హెూటల్స్ అధినేత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తమ చేతుల మీదుగా భోజనాన్ని వడ్డించారు. క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు కరచాలం చేస్తూ అభివాదం చేశారు. అలాగే చిన్నారుల కోలాట నత్యాన్ని కనులారా తిలకించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ కంభం విజయరామిరెడ్డి, మండల నాయకులు, ఆలయ కార్యనిర్వహణాధికారి వెట్టిగుంట ఉషశ్రీ, చైర్మన్, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు ఉన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మరియు,రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామ నారా యణరెడ్డి సూచనల మేరకు,ఆత్మకూరు మున్సిపాలిటీ 12వ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందచే స్తున్నటు వంటి సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు. ఇంటి,ఇంటికి సంక్షేమ పథకాల కరపత్రాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలకొండయ్య, పెంచలయ్య, ు దండు ప్రవీణ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

తండల్ వడ్డీ వ్యాపారాన్ని అరికట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లాలో తండల్ వడ్డీల వ్యాపారం చేస్తూ అభాగ్యులపై దాడులు దౌర్జన్యాలు చేసే వారిని అరికట్టాలని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుద్దుకూరి రమేష్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ నిత్యం డబ్బులతో అవసరం ఉన్న నేపథ్యంలో ఇదే అదునుగా కొంతమంది తండలు వడ్డీ వ్యాపారస్తులు వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీతో డాక్యుమెంట్లు రాయించుకొని ఖాళీ చెక్కులను తీసుకొని వారిపైకి దాడులు దౌర్జన్యంకు దిగుతూ సామాన్యుల నడ్డి విరుస్తూ కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5 నుండి రూ.10 పైబడి వసూలు చేస్తూ తీసుకొన్న వారికి చుక్కలు చూపిస్తూ ఆత్మహత్యలే శరణ్యం అనే విధంగా ఆ కుటుంబాలను వేధిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంమైన తమిళనాడు తరహాలో వడ్డీ వ్యాపారం చేసేవారిపై చట్టం తీసుకొచ్చి జిల్లాలో చిరు వ్యాపారులను సైతం పీడిస్తున్న వడ్డీ వ్యాపారులను నివారించాలన్నారు. బ్లాంక్ చెక్కులను తీసుకొని ఇవ్వకుండా బెదిరింపులకు దిగుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టి ఆత్మహత్యాయత్నంకు పాల్పడే కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడ్డీ నివారణ చర్యలపై జిల్లా అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని గౌరవరం గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. ట్రై సైకిల్ ద్వారా గ్రీన్ అంబాసిడర్ గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం ద్వారా విభజన చేసి వానపాముల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసి తద్వారా గ్రామపంచాయతీల ఆదాయ వనరులను పెంచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్ ఇంటి వద్దకు వచ్చి చెత్త సేకరిస్తున్నారని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలోని రోడ్లను, తాగునీటి వనరులను అధికారులు పరిశీలించారు. అనంతరం బొమ్మవరం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని సిబ్బంది బయో మెట్రిక్ హాజరు పరిశీలించారు. క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి- కోవూరు

సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనా దక్షతను ప్రజలు ప్రశంసిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన కోవూరు గ్రామంలో ఆమె టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లు తిరిగారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు కూటమి ప్రభత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించారన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారని సూపర్ సిక్స్ హామీలపై అవాకులు చెవాకులు పేలుతున్న ప్రతిపక్ష నాయకుల నోళ్లు మూయిస్తూ తల్లికివందనం అమలు చేశామన్నారు. కోవూరు పంచాయతీ 6వ వార్డులో 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, విద్యుత్ స్తంభాల మార్పిడి తదితర అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ఆమె ప్రజలకు వివరించారు. ట్రాన్స్ ఫార్మర్ కావాలన్న స్థానికుల సమస్యపై స్పందిస్తూ వీలైనంత తొందరగా చేస్తామన్నారు. కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు ఇంతా మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు,బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

కోవూరులో కార్డు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కొడవలూరు

మన ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో సిఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు. ఆమె గురువారం కొడవలూరు మండలం, యల్లాయపాలెం పంచాయితీ లోని రామాపురం, ఎన్టీఆర్ కాలనీలలో గడప గడపకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే సంక్షేమం, అభివృద్ధి, ప్రజా పాలనకు నాంది పలికిందన్నారు. యల్లాయపాళెం పంచాయతీ రామాపురంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ సందర్భంగా ప్రజలు చూపిస్తున్న అభిమానం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. యల్లాయపాళెంలో సిసి రోడ్లు, డ్రెయిన్లు, రూ.47 లక్షల తో అభివద్ధి పనులు చేపట్టామన్నారు. .ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నాయుడు అండగా నిలబడడం మన ప్రథమ కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముంగమూరు శ్రీహరి రెడ్డి, జి వి ఎన్ శేఖర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రాజా, వెంకట్ రమణారెడ్డి, సతీష్ రెడ్డి, చెక్క మదన్ పాల్గొన్నారు.

బెస్ట్ స్కూల్ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-ఉలవపాడు

గత 32 ఏళ్లుగా ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలతో ఒత్తిడి లేని విద్య, క్రమశిక్షణ, విషయ పరిజ్ఞానమే లక్ష్యంగా ఉత్తమ విద్యను విద్యార్థులకు అందిస్తున్న విద్యాసంస్థ సెయింట్ జోసెఫ్స్ అనడంలో ఎలాంటి సందేహమూ లేదు. పాఠశాల నెలకొల్పి 32 సంవత్సరాలను దిగ్విజయం గా పూర్తి చేసుకుంది. 33 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కెవి వర్గీస్ ప్రజాశక్తి కి తన అభిప్రాయాలను వెల్లడించారు. గత 32 ఏళ్లుగా ఉలవపాడు, సింగరాయకొండ కేంద్రాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యత కలిగిన నైతిక విలువలతో ఎలాంటి ఒత్తిడి లేని విద్యను అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, ఐటి ప్రొఫెషనల్స్ గా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సెక్టార్లలో టీచింగ్, ప్రొఫెషన్ లాయర్లుగా, పైలెట్లుగా, ఐఎఎస్, ఐపీఎస్, చార్టెడ్ అకౌంటెంట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో తమ విద్యార్థులు వారి ప్రతిభను విస్తరింపజేస్తున్నారన్నారు. ఐఐటి, ట్రిపుల్ ఐటి, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్, జిప్మర్, పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ విభాగాలలో అత్యధిక సీట్లు సాధించడంలో పునాదులు వేసింది సెయింట్ జోసెఫ్స్ విద్యార్థులని చెప్పేందుకు గర్వపడుతున్నట్లు చెప్పారు. 2025 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండలం ఫస్ట్, సెకండ్, థర్డ్ విభాగాలు తమ పాఠశాలకు దక్కాయని అదే విధంగా 45 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి తమ పాఠశాల కీర్తిని మరింతగా ఇనుమడింపజేశారన్నారు. తల్లిదండ్రు లకు, శ్రేయోభిలాషులకు తమ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పాఠశాల డైరెక్టర్ కెవి వర్గీస్ పేర్కొన్నారు.



అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

చింతారెడ్డిపాలెంలో అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడీ భవన నిర్మాణ పనులను జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పరిశీలించారు. అరుణమ్మ మాట్లాడుతూ అసంపూర్తిగా వున్న అంగన్ వాడీ భవన నిర్మాణం కోసం రూ.10 లక్షలు జిల్లా ప్రజా పరిషత్ ద్వారా విడుదల చేశామని తెలిపారు. అంగన్ వాడీ భవనములో విద్యుత్, మరుగుదొడ్లు, ప్రహరీగోడ నిర్మాణపు పనులు పరిశీలించి నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సంబంధిత సిబ్బంది కాంట్రాక్టరు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న అరుణమ్మ

గృహ నిర్మాణ పనులు వేగవంతం

నెల్లూరు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలో హౌసింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న గహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. హౌసింగ్, టిడ్కో సిబ్బందితో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. గహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని కమిషనర్ సూచించారు. గహ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలకు అవసరమైన రవాణా సౌకర్యం, విద్యుత్ వీధి దీపాలు, తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ మోహన్ రావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు పాల్గొన్నారు.